Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

# రోజూ పది గంటలకు పైగా ఉపకరణాలతోనే!




దిల్లీ: కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు తదితర ఉపకరణాలపై భారతీయులు రోజూ పది గంటలకుపైగా గడుపుతున్నారని "అడోబ్ సర్వే"లో తేలింది. సర్వేలో పాల్గొన్న మూడింట రెండొంతులు మంది తాము తరచుగా ఒకేసారి రెండు ఉపకరణాలు వాడుతున్నామని అంగీకరించారు. తమ వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచే విశ్వసనీయమైన బ్రాండులనే 40 కోట్లమందికిపైగా యువత ఎంపిక చేసుకున్నారు. ఖాతాదారుల ఇష్టాయిష్టాలకు అనుగుణంగా ఉన్న బ్రాండు అమ్మకాలే ఎక్కువగా ఉంటున్నాయని అడోబ్ ఇండియా మార్కెటింగ్ హెడ్ ఎం.సుందర్ తెలిపారు.

* 23-49 ఏళ్ల వయస్కుల్లో మూడింట రెండొంతుల మంది పెద్దగా ప్లానింగ్ లేకుండానే బ్రాండు ఉపకరణాలు కొనుగోలు చేస్తున్నారు.

* దేశంలోని సుమారు 69 శాతం మంది ఆన్‌లైన్ మార్కెట్లోనే ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారు.

* ఉత్పత్తులను కొనడానికి 49 శాతం మంది బ్రాండ్ వెబ్‌సైట్‌ను సందర్శిస్తున్నారు. 31 శాతం మంది దుకాణాల్లో కొంటున్నారు. 28శాతం మంది స్మార్ట్ స్పీకర్లు, వాయిస్ అసిస్టెంట్ల సాయం తీసుకుంటున్నారు.

* 18-34 వయస్కుల్లో దాదాపు 95 శాతం మంది యూట్యూబ్‌ను విశ్వసిస్తున్నారు. మధ్యవయస్కులు, పెద్దలు ఫేస్‌బుక్‌ను నమ్ముతున్నారు. మనదేశంలో 30 కోట్ల మంది ఫేస్‌బుక్ ఖాతాదారులు, 26.5 కోట్ల మంది యూట్యూబ్ వినియోగదారులు ఉన్నారు.

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org